844) దేసాళం / ఖరహరప్రియ

ప॥ ఆతడే బ్రహ్మణ్యదైవము ఆది మూలమైన వాడు । ఆతని మానుటలెల్ల అవిధిపూర్వకము ॥

చ॥ ఎవ్వని పేర పిలుతురు ఇల పుట్టిన జీవుల । నవ్వుచు మాస నక్షత్ర నామముల ।
అవ్వల ఎవ్వని కేశవాది నామములే । రవ్వగా ఆచమనాలు రచియింతురు ॥

చ॥ అచ్చ మేదేవుని నారాయణ నామమే గతి । చచ్చేటి వారికి సన్యాసము వారికి ।
ఇచ్చ నెవ్వరి తలచి యిత్తురు పితాళ్ళకు । ముచ్చట నెవ్వని నామములనే సంకల్పము ॥

చ॥ నారదుడు తలచేటినామ మది యెవ్వనిది । గౌరినుడిగేటినామకథ యేడది ।
తారకమై బ్రహ్మరుద్రతతి కెవ్వరి నామము । యీరీతి శ్రీవేంకటాద్రి నెవ్వడిచ్చీ వరము ॥